International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.5, Issue-4, April, 2018
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# తెలంగాణ జానపద కళారూపాలు – వైశిష్ట్యం

అజ్మీర గణేష్ (ఓ.యు)
ఎం.ఎ. బి.ఎడ్. నెట్, సెట్
చరవాణి: 9705875760
email: aganesha8@gmail.com

తెలంగాణ జానపద కళారూపాలు – వైశిష్ట్యం

తెలంగాణ సకలకళల మణిహారం – జానపద జనజీవనం తెలంగాణీయులదే. జానపద కళారూపాలకు పుట్టినిల్లు మన తెలంగాణ. తెలంగాణలో ఎన్నో జానపద కళారూపాలు పుట్టినిల్లు మన తెలంగాణ. తెలంగాణలో ఎన్నో జానపద కళారూపాలు పుట్టి విశ్వచైతన్యాన్ని కాంక్షించాయి. జానపదజీవితాలు బహుముఖ ప్రతిబంధకాలు. ఒక్కో కళారూపం ఒక్కో రూపాన్ని దర్శించి ఔరా! అనిపిస్తుంది. సంస్కృతి సంప్రదాయం పరిఢవిల్లేలా జీవన సంప్రదాయాన్ని ఆవశ్యంగా జానపద కళారూపాలు పెనవేసుకున్నాయి. తెలంగాణలోని కొన్ని జానపదకళారూపాల గూర్చి విశ్లేషించుకుందాం.

1) <u>ఆసాదుల చిందులు:–</u> ఈ అసాదులే మాదిగ కులంలో ఒక తెగగా ప్రాచుర్యం పొందారు. అసాదులంటే మాలమాదిగ కులాలలో పూజారి వర్గానికి చెందిన వారని ఆరుద్ర గారంటున్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఒకనాడు విరివిగా జరిగే అమ్మవారి జాతర్ల సందర్భంలో దున్నపోతుల్ని, మెకపోతుల్నీ, బలి ఇచ్చే ముందు అమ్మవారిని స్తోత్రం చేస్తూ మాల ఆసాదులు పాటలు పాడుతూ ఉండగా మాదిగ ఆసాదులు చేడిక వాయిస్తూ ఉంటే, మాతంగ కన్యలలో ముఖ్యులైన వారికి పూనకం వస్తుంది. ఈ పూనకంలో అమ్మవారి కోరికలు చెల్లించలేదంటూ అడ్డమైన తిట్లు తిడతారు. మరికొన్ని కోరికలు కోరుతారు. కోపంతో భక్తుల్ని కొడతారు. భక్తులు పూనకంలో ఉన్న అమ్మవారిని శాంతింప చేస్తారు. ఈ అసాధులు ముఖ్యంగా ఎల్లమ్మ కథను గానం చేస్తారు. సమాజంలో వీరిని హీన జాతిగా పరిగణించినా, అగ్రకులాల్లో లేని విలక్షణమైన ఆచారాలు వీరికున్నాయంటారు. దీనినే దక్షిణ దేశంలో శాక్తేయమతం అనవచ్చు.

2) <u>కొలనుపాక భాగవతులు:–</u> ఆంధ్రప్రాంతంలో ఉన్న గంటిభాగవతులకు, తెలంగాణ గంటె భాగవతులకు వ్యత్యాసం ఉంది. ఈ గంటి భాగవతులు కరింనగర్ జిల్లా కొలనుపాకలో ఉన్నారు. వీరి ప్రదర్శనమూ రాత్రిపూటే జరుగుతుంది. వీరి ప్రదర్శన సాహిత్యం అంతగా తెలియకపోయినా, వీరి ప్రదర్శనం మాత్రం ప్రాముఖ్యంగా ప్రదర్శించటానికి ఈ గరిటెలను ఉపయోగిస్తారు. వీరి ప్రదర్శనంలో వచ్చే పాత్రధారి చేతిలోను ఒక గరిటి ఉంటుంది. వీరు గరిటె ప్రాముఖ్యంతోనే నాటకాలను ప్రదర్శిస్తారు. అందుకే వారిని గరిటె భాగవతులనీ, గంటె భాగవతులనీ పేరు వచ్చింది.

3) **తెలంగాణా లత్కోర్ సాబ్:–** 'లత్కోర్‌సాబ్' అంటే 'పిట్టలదొర' అని అర్థం. ఇది ఆనాటి బ్రిటీష్ వాళ్లు వేసే వేషధారణను పోలి ఉంటుంది. ఒక విధంగా తెల్ల వాళ్ల వేషాన్నీ, భాషను హేళన చేసేటట్లుగానూ ఉంటుంది. నాడు సమాజంలో ఉన్న దుర్మార్గాలను ఎత్తి చూపుతూ హాస్యంతో ప్రజలను వినోదపరుస్తూ విజ్ఞానపర్చే నాటి జానపద కళారూపమే పిట్టలదొర. ఈ వేషాన్ని నాటి పగటి వేషదారులందరూ ప్రదర్శించేవారు. ఈ లత్కోర్‌సాబ్‌నే 'బుడ్డర్‌ఖాన్", తుపాకీరాముడు" అనే పేర్లతో కూడా పిలుస్తారు. ఈ వేషగాళ్లు సమాజంలో ఉన్న కుళ్లు విషయాలను హాస్యంతోనూ, వ్యంగ్యం రూపంలోనూ బయటపెడతారు. వీరిలో అధిక్షేప ధోరణి ప్రధానంగా కనిపిస్తుంది. ఈ వేశాన్ని బ్రిటిష్ ప్రభుత్వ హయాములో 1943లో నాటి బ్రిటీష్ ప్రభుత్వాన్ని దుయ్యపడుతూ, పాసిస్టు దురాక్రమణను వివరిస్తూ, సాంఘిక దుష్టశక్తుల కార్యక్రమాలను వెల్లడిస్తూ ప్రత్యేక కళారూపంగా పరిగణించారు.

4. <u>శారదకాండ్రు:–</u> శారదకాండ్రు అనేవారు ఒక్క తెలంగాణలో తప్ప కోస్తాంధ్రలోనూ, రాయలసీమలోనూ ఎక్కడా కనిపించరు. అయితే తెలంగాణలో కూడా ఒక్క వరంగల్ తాలూకాలోనే వీరు ఎక్కువ మంది ఉన్నారు. నిజానికి బుర్రకథ వాయిద్యాలకూ, శారద కథకుల వాయిద్యానికీ పెద్ద వ్యత్యాసం ఏమీ కనిపించదు. బుర్రకథలో మాదిరే వీరు దక్కీలు ఉపయోగిస్తారు. వీరు ఉపయోగించే తంబూరనే 'శారద' అంటారు. అందువల్ల వీరికి శారదకాండ్రు అనే పేరు వచ్చింది.

5. <u>వీధి భాగోతం:–</u> తెలంగాణలోని కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాలో ఎక్కువమంది నివసిస్తున్నారు. ఈ వీధి భాగోతం వేసేవారు. గోధలీలు తెలుగుదేశానికి ఎప్పుడు ఎలా వచ్చి స్థిరపడ్డారో చెప్పడానికి సరియైన చారిత్రక ఆధారాలు లేవు. కాని ఆరెవాళ్లు వలస వచ్చిన తరువాతనో, లేక వారిని అనుసరిస్తూనో వినోద ప్రదర్శనలు ఇవ్వడం కోసం వచ్చి, తెలంగానలో స్థిరపడి ఉంటారని ఊహించవచ్చుంటారు. ఈ విషయాన్ని గూర్చి డా॥ పేర్వారం జగన్నాథం గారు విశేషమైన పరిశోధనలు చేశారు.

6. <u>కాటిపాపలు:-</u> కాటిపాపలనే "కాటికాపరులు" అంటారు. వీరు షెడ్యూల్డు కులాల్లో ఉండవల్సిన వారు. శవాలను దహనం చేయడం సమాధి చేయడం, శ్మశానాలకు కాపలా కాయడం లాంటి పనులు చేస్తుంటారు. వీరు ఇంద్రజాలవిద్యతోనూ ఊరిలో శవయాత్ర ఉత్తర సంస్కారక్రియలు, దశదిన కర్మలు వంటివి జరిగే సందర్భాఆలలో భిక్షమెత్తుకుంటారు. ఎముకలు, పూసలు వంటి వస్తువులతోపాటు అమ్మవారి విగ్రహం ఉంటాయి. ప్రధానంగా వీరి వేషధారణలో కంటినిండా పెట్టుకునే కాటుక ముఖ్యమైనది. చూడగానే అత్యంత గంభీరంగా కనిపించేందుకు ఇది దోహదం చేస్తుంది. దీనితో పాటు శరీరం చుట్టూ కట్టుకునే వేర్వేరు గంటలు నడుస్తున్నప్పుడు మ్రోగుతూ ఏనుగు నడుస్తున్నట్లు అనిపిస్తుంది.

7. <u>చుట్టకాముడు:-</u> చుట్టుకాముడు తెలంగాణ ప్రజాపోరాట కాలంలో పోరాట జీవిత గాధలను ప్రతిబింబించే జానపదనృత్యంగా చెప్పబడింది. తెలంగాణ పోరాట కాలంలో నల్లగొండ జిల్లాలో చుట్టుకాముడు చాలా ప్రసిద్ధి పొందింది. నైజాం ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిస్తూ కందూరి ఈశ్వరదత్తులాంటి వారు కూడా చుట్టుకాముడు చాలా శక్తివంతమైన కళారూపంగా పేర్కొన్నారు. స్త్రీలు పాల్గొనే చుట్టకాముడు ఆటకి దగ్గరగా వున్న ధులీ కళారూపాన్ని పురుషులు రాత్రి పూట ప్రదర్శిస్తారు. తెలంగాణ ప్రజా పోరాట కాలంలో పోరాట జీవిత కథలనే, బతుకమ్మ పాటల్లోనూ, చుట్ట కాముడు నృత్యాల్లోనూ ప్రతిబింబించారు.

8. <u>జోగాట:-</u> తెలంగాణ అత్యంత ప్రచారంలో ఉన్న కళారూపమిది. హరిజనులలో ఒక తెగకు సంబంధించిన వారే ఈ జోగువారు. వీరు డప్పు వాయిద్యంతో పాటు నృత్యం కూడా చేస్తారు. ఇలా చేసేవారిని సర్కారాంధ్రదేశంలో మాదిగ వారంటారు. చెప్పులు కుట్టడం, చాటింపు వేయడం, జాతర్లకూ, ఉత్సవాలకూ డప్పువాయిద్యాలనూ వాయిస్తూ ఉంటారు.

తెలంగాణ జానపద కళారూపాలు సంస్కృతీ సంప్రదాయాల మణిదీపాలుగా నేడు విరాజిల్లుతుంటాయి. ఈ కళారూపాల వల్ల నాటి జీవనవిధానం తెలుసుకొని, రాబోయే తరాలకు ఈ కళారూపాల విలువలను అందించి, పరిశోదన జరపడం తెలుగుసాహిత్యం సుసంపన్నమవుతుంది.

<u>ఉపయుక్తగ్రంథ సూచి</u>

1) తెలుగు జానపద గేయసాహిత్యం - డా॥ బిరుదురాజు రామరాజు
2) తెలుగులో జానపద కళారూపాలు - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
3) జానపద విజ్ఞానాధ్యయనం - జి.ఎస్.మోహన్
4. జానపదకళారూపాలు - ప్రత్యేకతలు - తెలుగు వికిపీడియా

అజ్మీర గణేష్ (ఓ.యు)
ఎం.ఎ. బి.ఎడ్. నెట్, సెట్
చరవాణి: 9705875760
email: aganesha8@gmail.com